# మహాత్ముడు కొనివచ్చిన స్వరాజ్యరథం సాగిపోతూనేవుంది!

వి. యస్. అవధాని

'ఇల్లు మన స్వాధీన మయింది. ఇహ దాన్ని బాగుచేసుకోవాలి'

స్వరాజ్య రథం కదలింది—

కదలడమేమిటి?? వడివడిగా పరుగెత్తుతోంది. రథ సారథి బాగా ఆరోగ్యంగా ఉన్నవాడల్లే ఉన్నాడు.

తెల్లవారేటప్పటికి ఎవరికీ తెలియకుండా ఇంత వేగంగా ఎక్కడికి బయలుదేరి పోతున్నాడో ఎవరూ అడగలేదు.

ఎందుకు అడుగుతారూ? ఎందుకు అడగాలీ?? వాళ్ళకు తెలుసు స్వరాజ్యరథ సారథి విరోధి దివాలాతీసి తన కొంపకి పోయినాడని. అందుకే స్వరాజ్య సారధి ఇంత హుషారుగా హడావిడిగా ఉన్నాడని వాళ్ళకే తెలుసునాయె!

రథం కదలిపోతూనే ఉంది.

తెలివితక్కువవాడు ఎదురుగా వస్తున్నాడు. దారి తొలగలేదు. ఎందుకు తొలుగుతాడు?? వాడు తెలివి తక్కువవాడాయె!!

"ఓ సారధీ! ఎక్కడికీ ఈ ప్రయాణం? ఎందుకూ ఇంతవేగంగా పరుగెత్తుతున్నావ్??? తెల్లవారేటప్పటికి ఏం మార్పు వచ్చింది?" అన్నాడు తెలివితక్కువవాడు.

వాడు ప్రశ్న వెయ్యడం, చూస్తున్న ఇతర్లకు కోపంవస్తోంది. "ఇంత తెలివితక్కువవాడు ఎట్లా పుట్టాడురా?" అని వాళ్ళల్లో కొంతమంది అనుకున్నారు.

"ఇంకా నా మాదిరి తెలివితక్కువవారు చాలామంది ఉన్నారు. వారి విరోధులు ఇంకా బతికే ఉన్నారు. మరి వారి చావు రాకముందే ఈ ఉత్సవాలు ఎందుకూ?"......అని ఇంకా ఏమో అనబోతున్నాడు. రథంమాత్రం ఆగలేదు. ఎందుకు ఆగుతుంది? కొంచెం వేగం తగ్గింది. కొంతమంది వివేకులు ఆ రథంమీద ఓ ధర్మపతాక కట్టి తామూ రథసారధితోపాటు చప్పట్లు కొట్టి గంతులు వేస్తున్నారు.

"బాబూ నాకు చాలా ఆకలిగా ఉంది. ఇప్పటికి నాలుగు రోజులనుండీ తిండిలేదు' అని చిరిగిపోయిన చొక్కా తొడుక్కున్న యువకుడు పేలవంగా రథానికి అడ్డంగా కొంచెం పక్కగా నుంచొని అడుగుతున్నాడు.

పక్కనే ఉన్న ఓ వివేకి "ఏయ్ కుర్రాడా! నీకు ఎందుకని తిండిలేదూ?? దుడుముక్కలాగా ఉన్నావ్??? పనిచేసుకుని తిండిడబ్బులు సంపాదించుకోలేకపోయినావా?"

"అయ్యా పని అయితే చేస్తూనే ఉన్నాను. తిండికి సరిపోను డబ్బులున్నాయి. కాని నిన్న అమావాస్య. అందుకని రేషనింగ్ దుకాణం కట్టేశారు. నిన్న ఇవాళ్ళ ఈ తిరణాలకోసం కొట్లు కట్టేశారు. ఇహ తిండి ఎట్లా దొరుకుతుంది? పోనీ కాఫీహోటళ్ళున్నయ్యా అంటే అవీ నిన్నా, ఇవాళ్లా లేవు..."

"చాలు...ఇహ కట్టిపెట్టు. మేం అందరం కొనుక్కోలేదా??? అన్నం తినలేదా? ఏదో పెద్ద ఉపన్యాసం చెప్తున్నావు—దోవ తొలగు. అదిగో రథం వస్తోంది..." వివేకి జాతర మూకలో కలిసిపోయాడు. రథం పోతోంది.

జనం వెంటపోతున్నారు. అందరి చేతుల లోను ఏవేవో జండాలున్నాయి.

అందరూ మహా ఉత్సాహంగా సరదాగా సంతోషంగా ఉన్నారు. ఓ సోమరి రథానికి ఎదురుగా మూకకి కొంచెం దూరంగా నిలబడి ఏదో అంటున్నాడు, విందాం:

"ఓ నాయనలారా?! ఏమిటి ఈ సంబరం? దేనికోసం??! ఎందుకూ ఇంత డబ్బు తగలవేసి ఈ విధంగా సంబరం సాగిస్తున్నారు?"

అతని పక్కగా వస్తున్న ఓ తెలివిగలవాడు అంటున్నాడు:

"ఎహే...ఓ పిచ్చివాడా!! ఈమాత్రం తెలీదు. ఇవాళ్ళ స్వరాజ్యం వచ్చింది."

"అంటే"

"మనం ఈ రోజునుండీ స్వతంత్రులం అయ్యాం."



# అత్యద్భుత వశీకరణ

పురాతన భారతనారీమణి శరీరమున కెంతుకొనియుండు మృదువైన మజ్జిగను, చిత్రితములైన ఆభరణములను ధరించి, తన కోమల పరిమళ సుకుమార స్పర్శచే అత్యద్భుతముగా ఇతరులను ఆకర్షించేది.

సుకుమార వశీకరణ శక్తిచే మిమ్ములను మోహింపచేయు పరిమళద్రవ్యమును వాడినచో భారత వనితల విజ్ఞానసాంప్రదాయములకు కృతజ్ఞత చూపినవారగుదురు. నిర్వాణ్ అట్టి పరిమళద్రవ్యము.

శ్రేష్ఠముగా తయారుచేయబడి, అందమగు సీసాలలోనున్న ఈ పరిమళద్రవ్యము ఏ సౌందర్యసాధనములలోనైన తేలికగా ప్రధానస్థానము నాక్రమించగలదు. ఈ లావణ్యమగు పరిమళద్రవ్యమును ఈ రాత్రియె వాడి చూడండి.

# నిర్వాణ్

## పరిమళద్రవ్యము & ఓడికోలోన్

దితాతా ఆయిల్ మిల్స్ కంపెని లిమిటెడ్.

"నాకు సరిగా తెలీడంలేదు బాబా. అరవిడిచి చెప్పండి."

"ఈ రోజునుండి మనకు మనమే అధికారులం."

"ఇదివరకండీ ?"

"ఇదివరకు తెల్లవాడు. వాడు మన రక్తాన్ని పీల్చి, మన డబ్బును దోచుకుని మనల్ని దరిద్రుల్ని చేసి—మనం ఈ అరవై సంవత్సరాలుగా చేసిన యుద్ధానికి బెదిరి మన రథసారథిని చూచి హడలి మన దేశం వదిలిపోయాడు. అందుకని ఈ జాతర అంతా ?"

"అయితే బాబూ తెలియక అడుగుతాను. మరి మన దరిద్రం పోయిందా ?? మన కష్టాలు పోయినయ్యా ???"

"కష్టాలు పోలేదు. పోతాయి. తప్పకుండా పోతాయి. ఎందుకు పోవు. అంతా మన వశమే నాయె మన కలక్టరులు, మన తాశీల్దారులు. మన గవర్నరులు..."

"బాబూ ఈ వరకూ ఎక్కడో అక్కడక్కడ తప్ప మిగతా చోట్ల అందరూ మన నల్లదొరలే ఉండేవారు కదండీ. ఇప్పుడూ వారే ఉంటున్నారాయె."

"అది కాదయ్యా. ఇంతవరకుదాకా ఆ తెల్లవాడు పైన కూచుని ఇది ఇట్లా చెయ్యమని మన్ని ఆజ్ఞాపించేవాడు. ఇహ అట్లా ఎవరూ పత్తిడి చెయ్యరు. అయినా నీబోటివాడికేం తెలుస్తుంది స్వరాజ్యమంటె ఏమిటో ?? పోవాలి అదిగో సంబరం వస్తోంది నీబోటివారితో మాట్లాడుతూ కూరుచుంటె తీరిక నాకు ఎక్కడ ఉంది ?" అంటూ ఆయన వెళ్ళిపోయాడు.

రథం నడుస్తూనే ఉంది. ఇప్పుడు రథసారథి కొంటెవారు ఎక్కువగావడంచేత కాబోలు చాలా వేగంగా పోతోంది. జనం ఎక్కువవుతూనే ఉన్నారు !!!

ఓ స్త్రీ అంత మూకకీ ఎదురుగా నుంచొని ఏమో అంటోంది. విందాం...

"ఓ సారథీ ! ఏమిటి ఈ జాతర? ఎందుకూ ఈ హడావుడి ??"

ఆమె పక్కగా వస్తున్న ఓ మహిళా నాయకురాలు తెలివిగలది కాబట్టి అంటోంది :

"ఎవరమ్మా నువ్వు ? ఎందుకూ ఇంతమంది జనానికి ఎదురుగా నిలపడి ఏదో అంటున్నావు?"

"నువ్వు ఎవరమ్మా...ఆకళ్ళకి అవి ఏమిటి ?! అబ్బ నువ్వు కట్టుకున్న చీర ఎంత సన్నగా ఉందీ ?? ఇదీ ఖద్దరుదా ? ఏమోలే. నీబోటి నాయకురాళ్ళకు నా అవస్థలు ఏం తెలుసవి ?"

మహిళా నాయకికి తన సంగతి ఆ మోటు స్త్రీకి తెలిసినందుకు కొంచెం తృప్తి కలిగింది.

ఆ తృప్తితోనే కొంచెం గర్వంగా ఇట్లా అంటోంది :

"చూడు...సోదరీ...మన మహిళలు గతంలో ఎంతగానో త్యాగం చేశారు. వారి సేవ పురుషులకన్న ఏవిధంగానూ తీసిపోదు. మన కృషి ఫలితంగానే ఈనాడు మనం స్వతంత్రులం అయ్యాం...అందుచేత ఈ ఉత్సవంలో మనం చెయ్యీ చెయ్యీ కలిపి..."

"ఏమిటో మీరు చెప్పేది...నాకు అర్థంగావడంలేదు. నామటుకు నా స్థితిలో ఏమీ మార్పు రాలేదు. ఇప్పటికి ఇరవై సంవత్సరాలనుండీ చూస్తున్నాను. నా జీవితం ఎంత కటువుగానో గడుస్తోంది. నన్ను ఎవరికిబట్టితే వారు విడిచిపోతున్నారు. నా ఆర్థిక స్థితిలో మార్పురాలేదు. సాంఘికంగా పతనమయ్యానని నన్ను "పతితను" చేసినవారే డబ్బా వాయిస్తున్నారు..."

"ఈ కష్టాలు ఒక్క నాటితో రాలేదు. ఒక్క నాటితో పోవు. అంత తొందరపడితే ఎట్లా చెప్పూ. ఇల్లు మన స్వాధీనమయింది. ఇహ దాన్ని బాగు చేసుకోవాలి..."

"మన స్వాధీనమయిందంటున్నావు. నా స్వాధీనంగా లేదు."

"పోనీ మనవాళ్ళ స్వాధీనం అయింది..."

"మనవాళ్లా ?? ఎవరు వాళ్లు ?? దరిద్రులంటే ఎవరో తెలియనివారూ కార్లలోనూ విమానాలలోను పచార్లు చేస్తూ టెలిఫోన్లలో బ్లాకెట్ వ్యాపారాలు సాగించేవారూ—వీరేనా మనవారు...అయితే మీ వారే వీరు...మావారు మాత్రం కారు."

"ఇది ఓ రకం పిచ్చి" అని అంటూ తెలివిగల మహిళా నాయకురాలు ఉత్సవ జనంలో కలిసిపోయింది.

రథం అతివేగంగా పరుగిడుతూనే ఉంది. తెలివితక్కువవాడూ, ఆలోచించే యువకుడూ, సోమరీ, పతితయైన అవ్వా, వీరు అట్లానే ఉన్నారు. వాళ్లలో ఏమీ మార్పులేదు ?

వాళ్లు పాల్గొనకపోయినంతమాత్రాన రథం ఆగుతుందా ఏమిటి ?? ఆగితే ఇహ అది రథం ఎట్లా అవుతుందీ ? రథం అయినా స్వరాజ్య రథం ఎట్లా అవుతుందీ !?